వివిధ పార్టీలకు చెందిన వారిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న గ్రామ శాఖ అధ్యక్షుడు హరిప్రసాద్

బీఆర్ఎస్‌లో చేరికలు

అర్వపల్లి, నవంబర్ 17 : జాజిరెడ్డిగూడెం నుంచి వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్న హరిప్రసాద్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంభం ఉషారాణి, నాగరాజు, కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, యాదయ్య, నాగరాజు, శేఖర్, రాజు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కే మా మద్దతు

- టీఎమ్మార్పీఎస్ నూతనకల్ మండలాధ్యక్షుడు ఎల్లయ్య

ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు మద్దతు తెలుపుతున్న టీఎమ్మార్పీఎస్ నూతనకల్ నాయకులు

నూతనకల్, నవంబర్ 17 : అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కే తమ మద్దతు ఉంటుందని టీఎమ్మార్పీఎస్ నూతనకల్ మండలాధ్యక్షుడు కనిగంటి ఎల్లయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థి ఏనాడు మాదిగల కోసం పాటు పడలేదన్నారు. దళిత బంధుతో తమ జీవితాల్లో వెలుగులు నింపిన అలాగే కోట్లాది రూపాయలతో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసిన కిశోర్‌కుమార్‌కే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆకారం జయ, మట్ట రవి, మరికంటి చిరంజీవి, బత్తుల విజయ్, బత్తుల సురేశ్, గంట గోపయ్య, బత్తుల వెంకన్న, బత్తుల ఎల్లయ్య, బొజ్జ వెంకన్న, ఏర్పూర్ రాములు, జలంధరు ఉప్పలయ్య, కృష్ణ, మల్సూరు రమేశ్, మహేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

కాళేశ్వరం జలాలతో రైతుల కాళ్లు కడిగాం

- బీఆర్ఎస్ పాలనలో తుంగతుర్తి నియోజక వర్గం సస్యశ్యామలం
- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- నాగారం మండలంలో విస్తృత ప్రచారం

డి.కొత్తపల్లి ఎన్నికల ప్రచారంలో ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నాగారం, నవంబర్ 17 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, ఆత్మగౌరవం అని మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ తెలిపారు. శుక్రవారం నాగారం మండలంలోని డి.కొత్తపల్లి, మామిడిపల్లి, ఫణిగిరి గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో కుంకుమ దిద్ది ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2014కు ముందు నియోజక వర్గంలో ఏ పండుగ చేయాలన్నా ప్రజలు భయ పడే వారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. కాళేశ్వరం జలాలతో నియోజక వర్గం సస్యశ్యామలంగా మారి భూములన్నీ సిరుల మాగానిగా మారినట్లు తెలిపారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెల్ల రేషన్ కార్డుదారులకు కేసీఆర్ బీమా, రూ.400కే గ్యాస్ సిలిండర్, రైతు బంధు, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్ల పెంపు, దశల వారీగా గృహలక్ష్మి, బిసీ బంధు అందజేయనున్నట్లు వెల్లడించారు. నియోజక వర్గంలోని 15 వేల కుటుంబాలకు దళిత బంధు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్‌కు అండగా ఉంటూ కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణీవెంకన్న, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, తిరుమలగిరి మార్కెట్ వైస్ చైర్మన్ రాంరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్ల పల్లి ఉప్పలయ్య, రైతు బంధు సమితి మండల కో-ఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, జిల్లా సభ్యుడు పొదిల రమేశ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎర్ర యాదగిరి, కడియం పరమేశ్వర్, ఈదుల కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, చిల్లర చంద్రమౌళి, మార్కెట్ డైరెక్టర్ మహేందర్, సోమలింగం, సర్పంచ్ యారాల నరసింహా రెడ్డి, బిల్లా పుష్పమాల, ఐతబోయిన దిలీప్, గ్రామ శాఖ అధ్యక్షులు నాతి మహేశ్, నవీన్, పడిశాల లింగయ్య, సోమయ్య, చిరంజీవి, అంజయ్య, వెంకన్న, శ్రీనివాస్, యాదగిరి, మహేందర్, అంజయ్య, అశోక్, గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

కొత్తపల్లి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు, స్థానిక ప్రజలు

నేడు మోత్కూరు మండలంలో ఎమ్మెల్యే కిశోర్ ఎన్నికల ప్రచారం

మోత్కూరు : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శనివారం మోత్కూరు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించ నున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని అనాజిపురం, బుజిలాపురం, కొండగ డప, పాటిమట్ల, పొడిచేడు, పాలడుగు, దత్తప్పగూడెంలో ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బీఆ ర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీ బడు గుల లింగయ్యయాదవ్ ప్రచారంలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. మండల, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని ప్రచారాలను విజయ వంతం చేయాలని కోరారు.

ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ గెలుపు ఖాయం

- జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక

తుంగతుర్తి మండల కేంద్రంలో కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దీపిక, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సతీమణి కమల

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మేఘారెడ్డి

నాగారం : పసునూరులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి, నవంబర్ 17 : బీఆర్ఎస్ తుంగ తుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపు ఖాయమని జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సతీ మణి కమలతో కలిసి మండల కేంద్రంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల పోలింగ్‌లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గడిచిన తొమ్మిదేండ్లలో నియోజక వర్గంలో ఎమ్మెల్యే కిశోర్ రూ.3 వేల కోట్ల పైచిలుకు అభివృద్ధి పనులు చేసి నట్లు తెలిపారు. అలాగే సీఎం కేసీఆర్ నేతృత్వం లోని సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరుతు న్నట్లు వివరించారు. ముచ్చటగా మూడోసారి బీఆ ర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.400కే గ్యాస్, తెల్ల రేషన్‌కార్డు దారులకు సన్న బియ్యం, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు వెల్ల డించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడి పాటి సైదులు, ఎంపీపీ గుండగాని కవితారాములు గౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు నల్లు రాంచంద్రారెడ్డి, పట్టణాధ్యక్షుడు గోపగాని శ్రీనివా స్‌గౌడ్, గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేశ్‌గౌడ్, మల్లెపాక వెంకన్న, తడకమళ్ల రవికుమార్, పులుసు వెంకటనారాయణగౌడ్, బీరపు నారా యణ, బొంకూరి నిర్మల, మహిళా అధ్యక్షురాలు తునికి లక్ష్మి, ఆకారపు పద్మ పాల్గొన్నారు.

నూతనకల్ : ఎర్రపహాడ్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ లింగరాజు

మద్దిరాల : గోరెంట్లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అడ్డగూడూరు : అజీంపేట గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

తిరుమలగిరి : ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం సాధించా లని కోరుతూ దర్గాలో ప్రార్థనలు చేస్తున్న కో ఆప్షన్ సభ్యుడు మౌలానా

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

మోత్కూరు : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందని కావునా జరుగ బోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదిం చాలని పార్టీ జిల్లా నాయకుడు తీపిరెడ్డి మేఘారెడ్డి ప్రజలను కోరారు. మున్సిపాలిటీ కేంద్రంలోని పద్మశాలీ కాలనీ, వడ్డెర కాలనీ, డ్రైవర్స్ కాలనీతో పాటు పట్టణంలోని పలు ఎన్నికల బూత్‌ల్లో ఇంటింటికి తిరిగి మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. మరింత ప్రగతి కోసం ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే మండ లంలోని దత్తప్పగూడెం, అనాజీపురం, ఆరేగూ డెంలో ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు గోరుపల్లి సంతోశ్‌రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, కౌన్సిలర్ గనగాని నర్సయ్య, సర్పంచులు ఎలుగు శోభాసో మయ్య, ఉప్పల లక్ష్మీయాదయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు బండి వెంకటేశ్, వల్లందాసు వెంకటయ్య, కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే సాజిద్, ప్రధాన కార్యదర్శి ఎలుగు యాదయ్య, నాయ కులు సత్తయ్య, జోజప్ప పాల్గొన్నారు.